# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :116 | EDITOR:CHERUKU UPENDAR, | DATE : FRIDAY 01 SEPTEMBER 2023 | PAGES:4, | RATE: Rs.5/-

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక : 116 | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | తేదీ : శుక్రవారం 01 సెప్టెంబర్ 2023 | పేజీలు : 4 | వెల : 5/-


## ప్రజ్ఞాన్ రోవర్ వీడియోని షేర్ చేసిన ఇస్రో

బెంగళూరు- ప్రభాత సూర్యుడు



చంద్రయాన్ 3 కి సంబంధించి రోజుకో ఆసక్తికర అప్‌డేట్ షేర్ చేస్తున్న ఇస్రో...ఇప్పుడు ఓ స్పెషల్ వీడియో విడుదల చేసింది. ప్రజ్ఞాన్ రోవర్ వీడియోని షేర్ చేసింది. చంద్రుడి ఉపరితలంపై రోవర్ అటూ ఇటూ కదులుతున్న వీడియోని ట్విటర్‌లో పోస్ట్

మిగతా 2లో...

### 18 నుంచి 22 వరకు ప్రత్యేక
## పార్లమెంటు సమావేశాలు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

కేంద్ర ప్రభుత్వం అమృత కాలంలో అనూహ్య నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయని తెలిపింది. అమృత కాలంలో సత్ఫలితాలిచ్చే చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపింది.కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు సెప్టెంబరు 18 నుంచి 22 వరకు

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో ...
# హిందుత్వ అజెండా

- సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా పావులు
- బీజేపీ ప్రభుత్వాన్ని ఢీకొట్టేందుకు అస్త్ర శస్త్రాలు సిద్ధం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పావులు కదుపుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఢీకొట్టేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో బీజేపీ హిందుత్వ కార్డును ఎదుర్కోవడానికి కాంగ్రెస్ కూడా కాషాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. కొన్ని పరిణామాలు చూస్తుంటే.. అవుననే అనిపిస్తోంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో యోగి నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కొనేందుకు.. అక్కడి కాంగ్రెస్ నేతలు హిందుత్వ మార్గాన్నే అనుసరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజయ్ రాయ్ నియమితులయ్యారు. ఆగస్టు 24న రాష్ట్ర అధ్యక్షుడిగా అజయ్ రాయ్ బాధ్యతలు స్వీకరించారు. లక్నోలోని యూపీపీసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించేముందు కాంగ్రెస్ పార్టీ గంగా హారతితో పాటు వేద శ్లోకాలు పఠించడం, పూజలు చేశారు. దానికి ముందు దేవుడి అనుగ్రహం కోసం కాశీ విశ్వనాథ ఆలయాన్ని సైతం అజయ్ రాయ్ సందర్శించారు. ఈ పరిణామాలన్ని చూస్తుంటే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగే వ్యూహాత్మక ఎత్తుగడగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. హిందుత్వ ఎజెండాతో తిరుగులేని రాజకీయ పార్టీగా అవతరించిన బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్న అభిప్రాయాలు కూడా లేకపోలేదు.. అంతకుముందు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా పలు ఆలయాలను సందర్శించిన సమయంలో కూడా ఇలాంటి వార్తలే తెరపైకి వచ్చాయి. ఇటీవల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా రాహుల్ పలు ఆలయాలను సందర్శించారు. ప్రస్తుతం యూపీ కాంగ్రెస్ అవలంభిస్తున్న పరిణామాలపై బీజేపీ స్పందించింది. ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ తమకు కూడా హిందూ పూర్వాపరాలు ఉన్నాయని

మిగతా 2లో...

### ప్రభుత్వ పాఠశాలలో చదివితే
# రిజర్వేషన్లు

స్టాలిన్ సంచలనం

ఈ బిల్లును స్వాగతించిన ప్రతిపక్షం అన్నాడీఎంకే



చెన్నయ్- ప్రభాత సూర్యుడు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కోటా కల్పిస్తూ స్టాలిన్ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. యూనివర్సిటీల్లో వెటర్నరీ సైన్సెస్,

మిగతా 2లో...

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- సామాన్య భక్తులకు పెద్దపీట
- సిఫారసు లేఖలు స్వీకరించబడవు, ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు
- సెప్టెంబరు 18న ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణ
- గరుడ సేవ నాడు ద్విచక్ర వాహనాల రాకపోకలు రద్దు
- నడక మార్గాల్లో నిబంధనలు కొనసాగుతాయి
- జిల్లా యంత్రాంగంతో సమన్వయం
- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుమల- ప్రభాత సూర్యుడు



అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగే రెండు బ్రహ్మోత్సవాలకు విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, టీటీడీలోని అన్నివిభాగాల అధికారులతో ఈవో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ

మిగతా 2లో...

### సోనియా..రాహుల్ గాంధీతో
## షర్మిల మంతనాలు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు


వైఎస్ఆర్ బిడ్డగా ప్రజల్లోనే ఉంటా.. కేసీఆర్ పతనం కోసం పనిచేస్తానంటూ తేల్చిచెప్పేశారు వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల. కేసీఆర్ సర్కారుకు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందంటూ ఢిల్లీలో సోనియాతో భేటీ అనంతరం కామెంట్ చేశారు షర్మిల. తెలంగాణకు సంబంధించిన అంశాలపైనే సోనియా, రాహుల్‌తో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకే తాను నిరంతరం పనిచేస్తుంటానని అన్నారు.వైసీఆర్‌టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారనే ప్రచారం నేపథ్యంలో సోనియా, రాహుల్‌తో షర్మిల సమావేశం కావడం చర్చకు కారణంగా మారింది.ఢిల్లీ వేదికగా వైఎస్ షర్మిల చేసిన హాట్ కామెంట్. కాంగ్రెస్‌లోకి వైఎస్ఆర్టీపీ విలీనంపై చర్చలు జరిపేందుకు

మిగతా 2లో...

## బీఆర్ఎస్ సొల్యూషన్ సర్కార్

### మంత్రి హరీష్ రావ్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



బీఆర్ఎస్ స్లోగన్ సర్కార్ కాదని, సొల్యూషన్ సర్కారని మంత్రి హరీష్ రావ్ స్పష్టం చేశారు. ఎన్నికలు వస్తే కొన్ని పార్టీలు బూటకపు వాగ్దానాలు చేస్తాయని అన్నారు. కొన్ని పార్టీలు నినాదాలు ఇస్తాయి కానీ నినాదాలను నిజం చేసే పార్టీ బీఆర్ఎస్ అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు యాతాకుల భాస్కర్ బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని అక్కా చెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బూటకపు మాటలు, చిలిపి పనులు చేసే పార్టీలు పెరిగిపోయాయని విమర్శించారు. బీఆర్ఎస్ స్లోగన్ సర్కార్ కాదని, సొల్యూషన్ సర్కారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు

మిగతా 3లో...

### ప్రారంభమైన వినాయక చవితి
# సందడి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మూడేళ్లుగా వినాయక చవితి పండుగా జరుపుకోవటానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కరోనాతో మొదలైన కష్టాలు ఈ ఏడాది పూర్తిగా తొలిగిపోయినట్లున్నాయి. దీంతో మూడు వారాల ముందే వినాయక చవితి సందడి మొదలైంది. ఈ ఏడాది వర్షాలు కూడా తక్కువుగా ఉన్నాయి. ధీంతో ఇప్పటి నుండే గణేష్ విగ్రహాలను విక్రయించడం ప్రారంభించారు.సాధారణంగా వినాయకచవితి వారం రోజుల మందు నుండి పెద్ద పెద్ద విగ్రహాలను విక్రయిస్తుంటారు. అయితే ఈ ఏడాది అనుకూల వాతావరణం ఉండటంతో ఇప్పటి నుండి విగ్రహాలను

మిగతా 2లో...

## మరో మలుపు తిరిగిన దీప్తి మృతి కేసు

కరీంనగర్- ప్రభాత సూర్యుడు



జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ బంక దీప్తి మృతి కేసు మరో మలుపు తిరిగింది. దీప్తి సోదరి చందన పేరుతో ఓ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను అక్కను చంపలేదంటూ చందన తన సోదరుడు సాయికి ఆ వాయిస్ మెసేజ్ పంపినట్లుగా ఉన్న ఒక ఆడియో క్లిప్ బయటకు వచ్చింది. అందులో.. 'నేను ఇంట్లోంచి వెళ్లిపోదాం అనుకున్నాను.. అది నిజం. అక్కకి చెప్పి వెళ్లిపోదాం అనుకున్నా.. కానీ అప్పటికే అక్క సోఫాలో పడుకుంది. రెండుసార్లు లేపాను. సరే పడుకుందని డిస్టర్బ్ చేయొద్దని వెళ్లిపోయా. ఛాన్స్ దొరికిందని వెళ్లిపోయాను.. అంతే తప్ప నా తప్పేం లేదు సాయి. నాకు అక్కను చంపే ఉద్దేశం లేదు. నన్ను నమ్ము

మిగతా 3లో...

### జీ20 సమిట్‌కు ఏఐ
## కెమెరాలతో నిఘా




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న జీ 20 సమ్మిట్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. దేశాల అధినేతలు, ప్రతినిధులు వస్తుండడం వల్ల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే పారామిలిటరీ బలగాలను రంగంలోకి దింపింది. ఢిల్లీ పోలీసులు కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. సెక్యూరిటీని మరింత పటిష్ఠం చేసేందుకు టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) మాడ్యూల్స్‌తో నిఘా పెడుతున్నారు. ఏఐ ఆధారిత కెమెరాలు ఏర్పాటు

మిగతా 2లో...

## జీ20 సమిట్‌కు ఏఐ
# కెమెరాలతో నిఘా

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. వీటి ద్వారా జీ 20 సమ్మిట్ వేదిక పరిసరాల్లో చీమ చిటుక్కుమన్నా కనిపెట్టేస్తారు భద్రతా సిబ్బంది. అనుమానాస్పదంగా ఎవరు తిరిగినట్లు కనిపించినా వెంటనే గుర్తిస్తాయి ఈ కెమెరాలు. వీటితో పాటు సాఫ్ట్‌వేర్ అలార్మ్‌ కూడా ఏర్పాటు చేశారు. గోడలు ఎక్కడం, పరిగెత్తడం, వంగి నడవడం లాంటివి చేస్తే ఈ ఏఐ కెమెరాలు సెక్యూరిటీ సిబ్బందిని అలెర్ట్ చేస్తాయి. ఎన్ఎస్జీ కమాండోలతో పాటు ఇండియన్ ఆర్మీ స్నైపర్స్ భారీ బిల్డింగ్‌లపై పహారా కాయనున్నారు. వీరితో పాటు ఇంటర్నేషనల్ ఇంటిలిజెన్స్ ఏజన్సీలకు చెందిన సిబ్బంది కూడా ఢిల్లీకి రానుంది. అమెరికాకి చెందిన సీఐఏ,యూకేకి చెందిన ఎంఐ-6, చైనాకి చెందిన ఎంఎస్ఎస్ ఏజెన్సీలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నాయి. తమ అధినేతలకు, ప్రతినిధులకు భద్రత కల్పించేందుకు తామే సెక్యూరిటీ ప్లాన్ సిద్ధం చేసుకున్నాయి ఈ ఏజెన్సీలు. భారత్‌కి చెందిన నిఘా వర్గాలు వారికి సాయం అందిస్తున్నాయి. ఇక ఈ సదస్సు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తో పాటు ఆర్మీ హెలికాప్టర్లు జల్లెడ పడుతున్నాయి. యాంటీ డ్రోన్ సిస్టమ్‌ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ సమస్య కలగకుండా పూర్తిగా లాక్‌డౌన్ పెట్టారు. అంతే కాదు. పోలీసులు పలు చోట్ల తనిఖీలు చేపడుతున్నారు. ఆ రెండు రోజుల పాటు వ్యాపారాలూ బంద్ చేయాల్సిందేనని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ హాజరు కానున్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కీ భారత్ ఆహ్వానం పంపినప్పటికీ ఆయన రావడం లేదని తెలుస్తోంది. ఢిల్లీ, ఔఖీ ప్రాంతాల్లోని హోటల్స్‌లో రూమ్స్ బుకింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఎఅ ఓజీబీతీఎజీ, తాజ్ ప్యాలెస్, ది ఇంపీరియల్ సహా పలు ఫైవ్ స్టార్ హోటళ్లలోని రూమ్స్ బుకింగ్స్ పూర్తయ్యాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐటీసీ మౌర్య హోటల్‌లో స్టే చేయనున్నారు. జీ 20 వెన్యూ వద్ద 50 అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచనున్నారు. మెడికల్ స్టాఫ్ కూడా అందుబాటులో ఉంటుంది. హోటల్స్, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ఎప్పటికప్పుడు కమ్యూనికేట్ అవ్వాలని కేంద్రం ఆదేశించింది. మెడికల్ ఎమర్జెన్సీ పరిస్థితి తలెత్తితే వెంటనే చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని తేల్చి చెప్పింది. రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ వద్ద ఇందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో పాటు ంఎఏటూ వద్ద కూడా ఏర్పాట్లు చేశారు. లేబర్ కమిషనర్ ఆఫీస్‌తో పాటు ఢిల్లీ ప్రభుత్వం ఢిల్లీలోని వ్యాపారులందరికీ నోటీసులు పంపింది.

## ప్రభుత్వ పాఠశాలలో చదివితే
# రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇంజినీరింగ్, అగ్రికల్చర్, లా, ఫిషరీస్ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో అన్ని కేటగిరీలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ప్రభుత్వం 7.5 శాతం రిజర్వేషన్ ఇవ్వనుంది. ఈ మేరకు రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో గురువారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడుతూ సామాజిక-ఆర్థిక అసమానతల కారణంగా వారు కోరుకున్న కోర్సులలో ప్రవేశం పొందలేకపోయారన్నారు. గ్రామాలకు చెందిన వారు, డబ్బుల్లేని వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారని, వారికి మంచి అవకాశాలు ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు. కాగా ప్రతిపక్ష అన్నాడీఎంకే కూడా ఈ బిల్లును స్వాగతించింది.

## 18 నుంచి 22 వరకు ప్రత్యేక
# పార్లమెంటు సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతాయని తెలిపారు. 17వ లోక్ సభలో 13వ సెషన్, రాజ్య సభ 261వ సెషన్ జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయన్నారు. అమృత కాలంలో పార్లమెంటులో సత్ఫలితాలిచ్చే చర్చల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నదీ ప్రభుత్వ వర్గాలు వెల్లడించలేదు. ఈ సమావేశాలు నూతన పార్లమెంటు భవనంలో నిర్వహిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. లోక్ సభ, రాజ్య సభ సంయుక్త సమావేశం కూడా కాకపోవచ్చునని తెలుస్తోంది. అమృత కాలం సంబరాలు, 'అభివృద్ధి చెందిన దేశం'గా భారత దేశం ఎదగడం గురించి చర్చ జరుగుతుందని కొందరు చెప్తున్నారు. ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయా? అని కొందరు ఆలోచిస్తున్నారు.

## సోదరుని ఇంట్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి రక్ష బంధన్ వేడుకలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరుడు నరసింహ్మా రెడ్డి కి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాఖీ కట్టారు. . గురువారం ఉదయం సోదరుని ఇంటికి వెళ్లి మంత్రి రక్ష బంధన్ వేడుకలు జరుపుకున్నారు. సోదరునికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్క తమ్ముళ్ల, అన్న చెల్లెళ్ల అనుబంధానికి,ప్రేమ,ఆప్యాయతలకు,అనురాగలకు రక్ష బంధన్ నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

# కాంగ్రెస్ లో హిందుత్వ అజెండా

(మొదటి పేజీ తరువాయి)

నొక్కిచెప్పడానికి ప్రయత్నిస్తుందంటూ బిజెపి నేతలు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ విశ్లేషకులు కూడా ఇది ఎన్నికల స్టంట్ గానే భావిస్తున్నారు. కాంగ్రెస్ తరచుగా మైనారిటీల పట్ల మృదువుగా వ్యవహరిస్తోందన్న బీజేపీ ఆరోపణలతో.. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకిగా గుర్తింపు పొందిందని, అందువల్ల కాంగ్రెస్ తన ప్రతికూల ఇమేజ్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తుందని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ, రాజకీయ వ్యాఖ్యాత ప్రొఫెసర్ సుశీల్ పాండే.. ఓ న్యూస్ ఛానెల్ తో పేర్కొన్నారు. ఈ చర్యను రాజకీయాల కోణంలో చూడకూడదని కాంగ్రెస్ నేతలు సహజంగానే సమర్థించుకుంటున్నారు. ఈ సంఘటనలు భారతదేశంలోని జీవన విధానాన్ని తెలియజేస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్షుడు కాశీ విశ్వనాథుని భక్తుడు, దేవుడి ఆశీర్వాదం తీసుకోవడం అతని జీవితంలో ఒక భాగం.. ఇక్కడ రాజకీయాలు తగదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ, ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ హిందుత్వ ఎజెండానే ప్రధాన కారణంగా ఉంటుందని రాజకీయ వర్గాలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం, జ్ఞానవాపి కాంప్లెక్స్ సర్వే, మధుర కేసులో రాబోయే పరిణామాలపై బీజేపీ తనకు అనుకూలంగా మార్చుకోవడానికి సిద్ధంగా ఉంది . 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో హిందుత్వ ఎజెం డాలో ఇవి కీలకమైన అంశాలంటూ కొత్తగా నియమితులైన కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్నారు. త్వరలో ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటిదే కనిపిస్తోంది. తరచుగా ఆలయాలను సందర్శించే కాంగ్రెస్ నేత, మాజీ సీఎం కమల్‌నాథ్ ఇటీవల చింద్వారాలో ప్రముఖ సీర్ బాబా బాగేశ్వర్‌కు ఆతిథ్యం ఇచ్చారని.. కాంగ్రెస్ హిందుత్వ ఎజెండాలో పయనిస్తుందన్న దానికి ఇది కూడా ఒక ఉదాహరణగా పలువురు పేర్కొంటున్నారు. ఈ ఏడాది చివరి నాటికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ కూడా రూటు మార్చి.. గెలుపు వ్యూహంతో ముందుకు సాగుతోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## సోనియా..రాహుల్ గాంధీతో
# షర్మిల మంతనాలు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ వెళ్లిన షర్మిల.. సోనియాగాంధీతో పాటు రాహుల్ గాంధీని కలిశారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసే విధంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ నిరంతరాయంగా పని చేస్తోందని అన్నారు. సీఎం కేసీఆర్ కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందని వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం గమనార్హం'తెలంగాణ ప్రజలకు మేలు చేసే విధంగా రాజశేఖర్ రెడ్డి బిడ్డ నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది' అని సోనియాతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. రాజన్న రాజ్యం తెస్తానన్న నినాదంతో వైఎస్ షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించారు. ఏపీలో కాకుండా తెలంగాణలో రాజకీయం చేశారు. మొదటి నుంచి సీఎం కేసీఆర్ నే టార్గెట్ చేస్తూ వచ్చారు. కేసీఆర్‌ను గద్దె దించుతామని తన ప్రసంగాల్లో చెబుతూ వచ్చే వారు. వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు షర్మిల రాష్ట్రమంతటా తిరిగి వైసీపీ బలోపేతం చేశారు. ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలోనూ పాలు పంచుకున్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ మెజారిటీతో గెలిచిన తర్వాత తనకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, ఆస్తి తగాదాలతో జగన్ కు, షర్మిలకు మధ్య గ్యాప్ వచ్చింది. అలా షర్మిల వైఎస్ఆర్‌టీపీ పార్టీని స్థాపించారు. పార్టీ ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఉంటూ అన్నపై పోరాటం చేయడానికి బదులు.. తెలంగాణలో రాజకీయం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో పాదయాత్ర కూడా చేశారు. ఆ తర్వాత విజయలక్ష్మిని వైసీపీ గౌరవ అధ్యక్ష పదవి నుంచి జగన్ తొలగించడంతో.. షర్మిల ఏపీ రాష్ట్రాలపైనా ఫోకస్ పెట్టడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే.. వైఎస్ కుటుంబానికి సన్నిహితులైన కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ద్వారా షర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు జరిపింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్ షర్మిల ట్విట్టర్ లో శుభాకాంక్షలు తెలియజేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్ లో విలీనం కాబోతుందన్న అనుమానాలను ఆనాడే కొందరు రాజకీయవేత్తలు వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆమె టెన్ జన్‌పథ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మాటలను బట్టి చూస్తే.. ఆమె పూర్తిగా తెలంగాణ రాజకీయాల మీదే ఫోకస్ పెట్టబోతున్నట్టు స్పష్టమైంది. అంటే ఏపీకి వెళ్లే ఆలోచన లేదనేది అర్థమైంది. కాంగ్రెస్ అధిష్టానంతో జరిగిన చర్చలు ఏం అంశాలపై జరగాయనే విషయం మాత్రం బయటకు చెప్పలేదు షర్మిల. ఇక క్లారిటీ రావాల్సిన అసలు విషయం.. పార్టీ విలీనం. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్టీపీ విలీనం ఉంటుందా.. లేదా.. ఒకవేల విలీనం జరిగితే ఎప్పటిలోపు జరుగుతుంది. ఏ షరతుల మీద ఈ ప్రక్రియ సాగుతుందనేది ఇప్పుడు క్లారిటీ రావాల్సి ఉంది. ఇంకోవైపు తెలంగాణలో ఉంటే తాను ప్రకటించినట్టు పాలేరు నుంచి బరిలోకి దిగుతారా.. లేక ఇంకేమైనా మార్పులు ఉంటాయా అనేది ఆసక్తిగా మారింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని గతంలో ప్రకటించిన షర్మిల.. ఇప్పుడు కూడా ఆదే స్టాండ్ మీదున్నట్లుగా ఆమె మాటల్లో అర్థమవుతోంది. రాజన్న బిడ్డగా తెలంగాణ ప్రజల కోసం తాను ఎప్పుడూ పని చేస్తూ ఉంటానని మరో చెప్పడం? మొదట్నుంచి బీఆర్ఎస్ పార్టీనే తనకు ప్రధాన ప్రత్యర్థి అని చెప్పడం.. సోనియా, రాహుల్‌తో సమావేశం జరిగిన అనంతరం ఆమె మాట్లాడిన తీరు కూడా త్వరలోనే వైఎస్ఆర్‌టీపీని కాంగ్రెస్‌లో కలిపేయడం ఖాయమని చెప్పకనే చెప్పినట్లుంది.

## ప్రారంభమైన
# వినాయక చవితి సందడి

(మొదటి పేజీ తరువాయి)

విక్రయిస్తున్నారు. గుంటూరులోని పలు ప్రాంతాల విగ్రహాల విక్రయం మొదలైంది. రంగు రంగుల గణేష్ విగ్రహాలు వాహనదారులను ఆకట్టుకుంటున్నాయి. గత ఏడాది కూడా పండుగను పెద్ద ఎత్తున నిర్వహించలేకపోయారు. అయితే ఈ ఏడాది మాత్రం ఎటువంటి ఆటంకాలుండవని భక్తులు భావిస్తున్నారు. మరోవైపు వర్షాలు కూడా తక్కువగానే ఉన్నాయి. దీంతో ఇప్పటి నుండే పండుగ సందడి మొలైంది. వచ్చే నెల 19 తేదిన వినాయక చవితి పండుగ. పండుగకు చాలా ముందు నుండే భక్తులు సమాజాలు విగ్రహాల కొనుగోలుపై దృష్టి పెట్టాయి. అయితే గత ఏడాదితో పోల్చితే విగ్రహాల ధరల భారీగా పెరిగాయి. మూడు అడుగుల విగ్రహాన్ని ఏడు వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. ఇక పది అడుగుల ఎత్తున్న విగ్రహం ధర పాతిక ముప్పై వేల రూపాయల ధర పలుకుతుంది. సుదీర్ఘకాలం నుండి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న భక్త సమాజాలు లక్షల రూపాయలు వెచ్చించి స్వంత డిజైన్లతో విగ్రహాలను తయారు చేయించుకుంటున్నారు. కరోనా భయం పూర్తిగా పోవడంతో పాటు ఎటువంటి ఆంక్షలు కూడా లేకపోవడంతో భక్తులు అత్యంత్య వైభవంగా ఈ ఏడాది పండుగ జరుపుకునే అవకాశం కనిపిస్తుంది. దీంతో విగ్రహాలు తయారీదార్లు కూడా మూడు నెలల ముందు నుండే విగ్రహాల తయారీ మొదలు పెట్టారు. ఆర్డర్స్ కూడా భారీగా వచ్చినట్లు తయారీదారులు చెబుతున్నారు. దీంతో పాటే పండుగ సమయంలో విగ్రహాల సేల్స్ కూడా భారీగానే ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది మూడు వారాల ముందు నుండే విగ్రహాలను ప్రదర్శనకు ఉంచినట్లు తయారీ దారులు చెబుతున్నారు. పండుగకు చాలా రోజుల ముందు నుండే గణనాథులు కనువిందు చేస్తుండటంతో భక్తులు ఇప్పటి నుండి విగ్రహాల ధరలు ఎలా ఉన్నాయా అని ఎంక్వైరీ చేస్తున్నారు.

# ప్రజ్ఞాన్ రోవర్ వీడియోని షేర్ చేసిన ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ వీడియోలో రోవర్ 360 డిగ్రీల కోణంలో తిరుగుతోంది. సేఫ్ రూట్‌ని చూసుకుంటూ ముందుకు కదులుతుండటాన్ని గమనించవచ్చు. ఇందులో రోవర్ డ్యాన్స్ చేస్తున్నట్టుగా ఉంది. ఈ వీడియోపై ఇస్రో చాలా పొయెటిక్‌గా స్పందించింది. రోవర్ చంద్రుడిపై తిరుగుతుంటే చిన్న పిల్లాడు చందమామపై ఆడుకుంటున్నట్టుగా ఉందని ట్వీట్ చేసింది. "సేఫ్ రూట్ కోసం రోవర్ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే 360 డిగ్రీల కోణంలో తిరుగుతోంది. ల్యాండర్ ఇమేజర్ కెమెరా ఈ వీడియోని రికార్డ్ చేసింది. ఈ వీడియో చూస్తుంటే ఓ చిన్న పిల్లాడు చందమామపై ఆడుకుంటుంటే తల్లి ఆ పిల్లాడిని చూస్తూ సంతోషిస్తున్నట్టుగా అనిపిస్తోంది"అంతకు ముందు చంద్రయాన్ 3 కి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చింది ఇస్రో. చంద్రుడి సౌత్‌పోల్‌పై ల్యాండ్ అయ్యి అక్కడి నుంచి డేటాని పంపిస్తున్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ విక్రమ్‌ని ఫొటో తీసి పంపింది. నావిగేషన్ కెమెరాతో ఈ ఫొటో క్లిక్ చేసింది. చంద్రుడిపై ల్యాండ్ అయిన తరవాత ప్రజ్ఞాన్ రోవర్ తీసిన తొలి ఫొటో ఇదే. ఇప్పటి వరకూ అక్కడి నుంచి వచ్చిన ఫొటోలు, వీడియోలు అన్నీ ల్యాండర్ విక్రమ్ తీసినవే. ఇదే విషయాన్ని ఇస్రో అధికారికంగా వెల్లడించింది. ట్విటర్‌లో విక్రమ్ ల్యాండర్ ఫొటోని షేర్ చేసింది. "ఎఎజీణవ నీట బిష్ట్రవ ఓతిబబతినీని" అంటూ పోస్ట్ చేసింది. రోవర్‌పై ఉన్న ఔజీలఅజీఎబ (నావిగేషన్ కెమెరా)ని బెంగళూరుకి చెందిన కంపెనీ తయారు చేసింది. ఇప్పటికే చంద్రుడిపై ఉన్న వాతావరణ పరిస్థితులకు సంబంధించి కీలక వివరాలు అందిస్తోంది చంద్రయాన్ 3. ప్రపంచ దేశాల్లో ఎవరి వద్దా లేని అత్యంత అరుదైన ఫొటోలు తమ వద్ద ఉన్నాయని ఇటీవలే ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు.


# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 18న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చేతులమీదుగా శ్రీనివాస సేతు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ భవనం, తిరుమలలో విశ్రాంతి గృహాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. గరుడసేవను రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరికీ దర్శనం కల్పిస్తూ నిదానంగా ముందుకు తీసుకెళతామని తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని, వారికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనంతోపాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామని చెప్పారు. బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు స్వీకరించబడవని, స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులను మాత్రమే అనుమతిస్తామని వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసినట్టు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మత్స్యకార ప్రాంతాల్లోని భక్తులకు రోజుకు వెయ్యి మంది చొప్పున బ్రహ్మోత్సవ దర్శనం చేయిస్తామని తెలిపారు. వీరికి ఉచితంగా రవాణా, భోజనం, బస కల్పిస్తామన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సెప్టెంబరు 22న గరుడసేవ నాడు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేశామన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు రవాణా, వైద్యం తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. బ్రహ్మోత్సవాల కోసం విభాగాల వారీగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. భక్తుల కోసం పలు ప్రాంతాల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో తొమ్మిది రాష్ట్రాల నుండి కళాకారులను ఆహ్వానించి వాహనసేవల ఎదుట కళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని వివరించారు. వాహనసేవల ఎదుట ఏనుగులు, అశ్వాలు, వృషభాలు ప్రత్యేక అలంకరణలో పాల్గొంటాయని, వీటి నిర్వహణ కోసం కేరళ నుండి నిపుణులను రప్పిస్తున్నామని చెప్పారు. అటవీ శాఖ తిరిగి ఆదేశాలు జారీ చేసే వరకు నడక మార్గాల్లో ఇప్పుడున్న నిబంధనలు కొనసాగుతాయని తెలిపారు. కలెక్టర్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గతేడాది తరహాలోని జిల్లాలోని అన్ని విభాగాలను భాగస్వాములను చేసి శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. టీటీడీతో సమన్వయం కోసం నలుగురు అధికారులను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఎక్సైజ్ చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ట్యాక్సీలకు ధరలు నిర్ణయించి స్టిక్కర్లు అంటిస్తామని, రుయా ఆసుపత్రి, ఇతర ప్రాంతాల నుండి వైద్యులను, మందులను అందుబాటులో ఉంచుతామని వివరించారు. ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు తగినంత మంది సిబ్బందితో పూర్తి భద్రత కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన, గరుడ సేవ, చక్రస్నానం రోజుల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు. శ్రీవారి ఆలయం, మాడ వీధులు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, అలిపిరి చెక్ పాయింట్ తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామన్నారు. భక్తుల రద్దీతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తిరుపతి నగరం శివార్లలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు. కార్పొరేషన్ కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతిలోని రైల్వే స్టేషన్, బస్టాండు, భక్తులు సంచరించే అన్ని ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగ్గా పారిశుద్ధ్య చర్యలు చేపడతామని తెలిపారు.

## సంపాదకీయం

# భయపెడుతున్న మరో వైరస్



దేశంలో మరో వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో స్వైన్ ఫ్లూ కేసుల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఆయా రాష్ట్రాలకు పొరుగున ఉన్న హైదరాబాద్‌లో స్వైన్ ఫ్లూ కేసుల చాలా తక్కువ సంఖ్యకే పరిమితమైందని వైద్యులు చెబుతున్నారు. అయితే చాలా మంది స్వైన్ ఫ్లూ సాధారణ లక్షణాలను కలిగి ఉన్నా తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారికి వైరస్ నిర్ధారణ కోసం పరీక్షలు చేస్తున్నారు. అవసరం అయిన వారికి కోవిడ్ -19కి పరీక్షలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వైరస్ ఏంటో గుర్తించలేదని, కానీ ఈ వైరస్ సోకిన శ్వాసకోస ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. వైరస్ సోకిన వారికి గాంధీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ లో స్వైన్ ఫ్లూ, కోవిడ్-19, ఇన్‌ఫ్లుఎంజా ం, ఇన్‌ఫ్లుఎంజా ః పరీక్షలు చేస్తున్నారు. రెండు మూడు నెలలుగా కొంత మందిలో వైరస్ గుర్తించామని, అనేక మంది తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నట్లు తేలిందని వైద్యులు చెబుతున్నారు. వారికి కరోనా వైరస్, స్వైన్ ఫ్లూ, ఇన్‌ఫ్లుఎంజా పరీక్షలు తెలిపారు. సాధారణంగా, ఇన్‌ఫ్లుఎంజా ఉన్నవారు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. మామూలుగా ఆక్సిజన్ లెవెల్స్ తగ్గినప్పుడు స్వైన్ ఫ్లూ, కోవిడ్ -19 కోసం పాజిటివ్ చేస్తారని, కానీ ఇప్పుడున్న పరిస్థితి అలా కాదని గాంధీ హాస్పిటల్ వైద్యులు చెబుతున్నారు. ఇది కొత్త తరహా శ్వాసకోశ వైరస్ కావచ్చని అభిప్రాయపడ్డారు. దీనిపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్యం చేస్తున్నారు. వైరస్ ప్రమాదకర స్థాయిలో లేదన్నారు. ఈ కేసులన్నింటిలో రికవరీ రేటు ఇప్పటి వరకు 100% ఉందని, రోగ లక్షణాలు ఉన్న వ్యక్తి చికిత్స ద్వారా ఐదు రోజులలోపు కోలుకుంటున్నారని చెప్పారు.అంతేకాకుండా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు వైరస్‌ల మనుగడకు ప్రతికూల పరిస్థితులను సృష్టిస్తాయన్నారు. ఈ కేసుల్లో కొన్ని స్వైన్ ఫ్లూ, కోవిడ్ -19 లక్షణాలను పోలి ఉన్నాయని, పరిస్థితి ఆందోళనకరంగా లేదన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మానవులను ప్రభావితం చేసే 200 కి పైగా శ్వాసకోశ వైరస్లు ఉన్నాయి. వాటిలో ఇన్‌ఫ్లుఎంజా వైరస్లు, రైనోవైరస్, ఎంట్రోవైరస్, సార్స్, ఎంఈఆర్ఎస్, కరోనా వైరస్లు, శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్, పారా ఇన్‌ఫ్లుఎంజా వైరస్ సర్వసాధారమైనవి. ఇవి తేలికపాటి రూపంలో ఉంటాయి. వీటికి ఎలాంటి పరీక్షలు అవసరం లేదు. ఐదు నుంచి ఏడు రోజులలోపు తగ్గిపోతాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇప్పటికీ కొన్ని స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్నాయని తెలుస్తున్నా, రాష్ట్ర ఆరోగ్య అధికారులు వీటిపై భిన్నంగా స్పందిస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం ఈ సంవత్సరం ఇప్ప టివరకు స్వైన్ కేసులు 50 కంటే తక్కువగా ఉన్నాయి. గత సంవత్సరం 256 స్వైన్ ఫ్లూ కేసులు నమోదయ్యాయి. మనం ఎప్పటికప్పుడు స్వైన్ ఫ్లూ కేసులను చూస్తామని, కానీ అందరికీ పరీక్షలు చేయడం లేదని ఆరోగ్య అధికారి ఒకరు తెలిపారు. లక్షణాలు ఉన్న చాలా మంది పారాసెటమాల్ మాత్రలు వేసుకుని మూడు రోజుల్లో కోలుకుంటున్నారని, అందుకే వారు పరీక్షలకు కూడా రారని అన్నారు. మొత్తంగా ధృవీకరించబడిన కేసులు చాలా తక్కువ అని ఆయన తెలిపారు. పంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొవిడ్ కొత్త వేరియంట్లతో ప్రమాదం ముంచుకొస్తున్నది. 55పైగా దేశాల్లో ఎరిస్ కొవిడ్ కేసులు నమోదైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వైరస్‌ను 'వేరియంట్ అండర్ మానిటరింగ్'గా వర్గీకరించింది. కొత్త రూపాంతరాల్లో అదనపు ఉత్పరివర్తనాలు కనిపిస్తున్నాయని, అవి ఇన్ఫెక్షన్‌ను పెంచుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. టీకా తీసుకొని, గతంలో కొవిడ్ బారినపడి కోలుకున్న వారికి సైతం ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వేగంగా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌లో ప్రభావం ఎంత మేరకు ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మిగిలింది. కొత్త వేరియంట్లు బీఏ.2.86, ఈజీ.5.1 వేరియంట్లతో భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ గతంలోనూ భారత్‌లో కనిపించింది. అయితే, దీంతో కేసుల పెరుగుదల, తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం లేదని నిపుణులు చెబుతున్నారు.కరోనా కొత్త వేరియంట్ బీఏ.2.86 ఒమిక్రాన్0 వేరియంట్ నుంచి పుట్టుకువచ్చిన రూపాంతరం కావచ్చని పేర్కొంటు. ఇజ్రాయెల్, డెన్మార్క్, యూకే, యూఎస్‌లలో ఈ వేరియంట్ కారణంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఈజీ.5.1 ఏరిస్ వేరియంట్ కేసులు ఇప్పటి వరకు 55 కంటే ఎక్కువ దేశాల్లో రికార్డయ్యాయి. ఈ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ వేగంగా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ పరంగా మరింత తీవ్రంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ దీని కారణంగా వ్యాధితీవ్రతలో గణనీయమైన తేడా కనిపించలేదని.. ఈ రెండు వేరియంట్లతో ఆందోళనపడాల్సిన పని లేదని చెబుతున్నారు.భారత్‌లో కరోనా పూర్తిగా ప్రస్తుతం చాలా నియంత్రణలో ఉన్నది. గత 24 గంటల్లో దాదాపు 60 మందికి వైరస్ సోకింది. భారతదేశంలో ః౦.2.86 వేరియంట్ ప్రమాదం ఎక్కువగా లేదు. ఒమిక్రాన్ సుమారు 20నెలలుగా ఉండగా.. ఇన్ఫెక్షన్ విషయంలో గణనీయంగా మార్పులేదు. ఈ పరిస్థితుల్లో కొత్త వేరియంట్లు ఏదైనా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశాలు చాలా తక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో పెద్ద సంఖ్యలో జనం ఒమిక్రాన్ బారినపడ్డారు. కాబట్టి కొత్త వేరియంట్ల నుంచి వ్యాధి తీవ్రత ప్రమాదం పెంచే అవకాశాలు తక్కువని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త వేరియంట్‌ల బెదిరింపుల దృష్ట్యా, దాన్ని లక్ష్యంగా చేసుకుని కొత్త వ్యాక్సిన్‌లను తయారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సెప్టెంబర్ చివరి నాటికి కొత్త వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇంకా ఎఫ్‌డీఏ వాటిని ధ్రువీకరించలేదు. చాలా మందికి చివరి కొవిడ్ డోసు వేసి ఆరు నుంచి 8 నెలలు కావొస్తుండగా.. దాంతో రోగనిరోధకశక్తి బలహీనంగా ఉండవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

# మహిళలు నిర్భయంగా పోలీస్‌లను సంప్రదించండి

● మహిళల రక్షణ కొరకే షీ టీం , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు ● జిల్లా వ్యాప్తంగా 74 హాట్‌స్పాట్ లో మఫ్టీలో నిఘా

## జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు



విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ భరోసా ఇచ్చారు..జిల్లాలో ఆగష్టు నెలలో షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో,విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై18 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సుమారు 6000 మంది విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.. షీ టీమ్ ద్వారా 10 ఫిర్యాదులు రాగా 3 పెట్టి కేసులు లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.. మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న 11 మందికి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు...ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు.మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు,యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ అన్నారు.

# మరో మలుపు తిరిగిన దీప్తి మృతి కేసు

(మొదటిపేజీ తరువాయి)

సాయి. నా తప్పేం లేదు.. ప్లీజ్ నమ్మురా' అంటూ చందన మాట్లాడినట్లు ఆడియోలో ఉంది.మృతురాలు దీప్తి ఒంటిపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీనితో దీనిని హత్యగానే పోలీసులు భావిస్తున్నారు. దీనికి తోడు కిచెన్?లో వోడ్కా, బ్రీజర్ బాటిళ్లు, వెనిగర్, నిమ్మకాయలు ఉండటమే కాకుండా ఇంట్లోని రూ.కోటి విలువ గల బంగారం మాయమైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీప్తిసోదరి చందన దొరికితేనే ఈ కేసు చిక్కుముడి వీడుతుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా చందన, ఆమె ప్రియుడు నిజామాబాద్ వైపు వెళ్లే బస్సు ఎక్కినట్లు గుర్తించారు. వారి కోసం రెండు బృందాలను పోలీసులు రంగంలోకి దించారు. ఏపీకి చెందిన బంక శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు. వీరు 25 ఏళ్ల క్రితమే కోరుట్లకు వచ్చి భీముని దుబ్బలో స్థిరపడ్డారు. ఇటుక బట్టీ వ్యాపారం చేసుకునే శ్రీనివాసరెడ్డి కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుమారుడు బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్. పెద్ద కూతురు 24 ఏళ్ల దీప్తి పుణెలోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. అలాగే చిన్న కూతురు చందన ఇటీవలే బీటెక్ పూర్తి చేసింది. సోమవారం రోజు ఉదయం శ్రీనివాస్ రెడ్డి, మాధవి హైదరాబాద్ లోని బంధువుల గృహ ప్రవేశం కార్యక్రమానికి వెళ్లగా... దీప్తి, చందన మాత్రమే ఇంట్లో ఉన్నారు. రాత్రి 10 గంటల వరకు అక్కాచెల్లెల్లు ఇద్దరూ ఫోన్ లో మాట్లాడినట్లు సమాచారం. మంగళవారం ఉదయం శ్రీనివాస్ రెడ్డి తన కూతుర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. పెద్ద కూతురు దీప్తి ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో చిన్న కూతురు చందన ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. రెండు మూడు సార్లు ఫోన్ చేసిన ఆయన.. ఎవరూ స్పందించకపోవడంతో భయపడిపోయారు. పక్కింటి వాళ్లకు ఫోన్ చేసి తమ ఇంట్లోకి వెళ్లి చూడాలని చెప్పారు. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పక్కింటి మహిళ.. శ్రీనివాస్ ఇంట్లోకి వెళ్లింది.

తలుపులు బయట నుంచి గొళ్లెం పెట్టి ఉండగా పిలిస్తే ఎవరూ పలకలేదు. దీంతో తలుపు గొళ్లెం తీసి లోపలికి వెళ్లి చూడగా... పెద్ద కూతురు దీప్తి సోఫాలో పడిపోయి ఉంది. అది చూసి భయపడిన మహిళ స్థానికులను పిలిచింది. చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని చూడగా అప్పటికే దీప్తి చనిపోయినట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని మృతురాలి తండ్రి శ్రీనివాస్ తోపాటు పోలీసులకు తెలిపారు. మెట్ పల్లి డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి, సీఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై కిరణ్, చిరంజీవి హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈక్రమంలోనే పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. వంటగదిలో వోడ్కా, బ్రీజర్, వెనిగర్, నిమ్మకాయలు ఉన్నట్లు తెలిపారు. అయితే అక్కాచెల్లెల్లు అర్ధరాత్రి మద్యం సేవించి ఉంటారేమో అని పోలీసులు భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ సొల్యూషన్ సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

ఖర్గే సొంత రాష్ట్రమైన కర్ణాటకలో అమలు చేయలేదన్నారు. కర్ణాటకలో బీజేపీపై కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. అమిత్ షాకు తెలంగాణపై అవగాహన లేదని, ఎవరో ఇచ్చిన స్క్రిప్టును చదివారని ఎద్దేవ చేశారు. అంతకుముందు గుజరాత్ గుడ్డి పాలనను ఆయన సరిదిద్దాలని అన్నారు. యాతాకుల భాస్కర్ దళిత జాతి అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.దళితుల అభివృద్ధికి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలకు భాస్కర్ ఆకట్టుకున్నాయని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దళితులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద రూ.20 లక్షలు ఇస్తోందని, రెసిడెన్షియల్ పాఠశాలలు, 80కి పైగా మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 1200 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి భక్తిని చాటుకున్నామన్నారు. ఆ మహానుభావుడి పేరును పార్లమెంటుకు పెట్టి కేంద్రం ముఖం చాటుకుందని విమర్శించారు. అంబేద్కర్ బాటలో నడిచే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ అని స్పష్టం చేశారు. గిరిజనుల గురించి మాట్లాడే అర్హత బీజేపీ, కాంగ్రెస్‌లకు లేదన్నారు. తాండాలను గ్రామాలుగా మార్చామని, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలను తెలంగాణ ప్రజలు విశ్వసించడం లేదని, ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు మత కలహాలు, కరెంట్ సమస్యలు, నీటి సమస్యలతో సతమతమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయాలని, బీఆర్ ఎస్ ను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు సెల్ఫ్ డిక్లరేషన్ చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ యాతాకుల భాస్కర్ సేవలను తప్పకుండా వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానం కల్పిస్తుందని తెలిపారు.

# రేవంత్ రెడ్డి ఇంట్లో రాఖీ పండుగ సందడి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ములుగు ఎమ్మెల్యే సీతక్క గురించి తెలుగు ప్రజలకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తనదైన స్టైల్లో తెలుగు రాజకీయాల్లో రాణిస్తున్నారు. తెలంగాణలోని ములుగు నియోజవవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఆదర్శవంతంగా సేవ చేస్తున్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ఆమె చేసిన సేవా కార్యక్రమాలు అంతా ఇంతా కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే నియోజకవర్గ ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని పలువురు అభిప్రాయపడుతుంటారు. ఆమె రాజకీయాల్లో చేరడానికి ముందు పదిహేనేళ్లకు పైగా మావోయిస్టుగా అజ్ఞాతవాసం గడిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తుంది. అయితే గురువారం రాఖీ పండుగ కావడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంట్లో గ్రాండ్గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్కు రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు.

## మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# అమెరికా పర్యటన



వాషింగ్టన్ డీసీ- ప్రభాత సూర్యుడు

పరిశోధన రంగంలో యూఎస్డీయే (యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ అగ్రికల్చర్) సహకారం ఆశిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మ్ ఎకనామిక్స్, సీడ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ మ్యానేజ్మెంట్, మార్కెటింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, న్యుయర్ ప్లాంటింగ్ టెక్ తదితర రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాల గురించి మూడో రోజు పర్యటనలో జూఆం ప్రతినిధులతో మంత్రి బృందం చర్చలు జరిపింది. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నదే మా ఆకాంక్ష. భావితరాలు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చూసుకునే బాధ్యత మనపై ఉన్నదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తొమ్మిదేళ్లలో తెలంగాణ వ్యవసాయం గణనీయమైన పురోగతి సాధించింది. ఉపాధి కల్పనలో వ్యవసాయ, దాని అనుబంధరంగాల పాత్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలుసు .. అందుకే వ్యవసాయ అనుకూల విధానాలకు పెద్దపీట వేసి రైతులను ప్రోత్సహిస్తున్నారు. సమైక్య పాలనలో సంక్షోభంలో ఉన్న వ్యవసాయం తెలంగాణ రాష్ట్రంలో సంబరంగా మారింది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు పథకం ప్రారంభించి రైతులకు పంట పెట్టుబడి అందిస్తున్నారు .. రైతుభీమాతో వ్యవసాయ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు పూడిక తీసి చెరువులకు మళ్ళీ జలకళ సంతరించుకునేలా చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం, పాలామూరు రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి గోస తీర్చారని అన్నారు.

వ్యవసాయ రంగానికి ఉచితంగా 24 గంటల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారు.. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది. ఇప్పుడు తెలంగాణలో నీళ్ళు, కరెంట్ పుష్కలంగా ఉండటం, సాగు విస్తీర్ణం పెరగడం, ఉపాధి అవకాశాలు లభిస్తుండడంతో వలసలు ఆగిపోయాయి.. వలస వెళ్ళినవారు తిరిగి గ్రామాలకు వాపస్ వస్తున్నారు. వరిధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం పంజాబ్ని దాటిపోయింది. భారతదేశంలో ఉన్న వాతావరణ పరిస్థితులు ఏడాది పొడవునా అన్ని కాలాల్లోనూ పంటలు పండించడానికి అనువుగా ఉంటుంది. భారతదేశంలో వనరులతో మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాభాకు ఆహారాన్ని అందించగలం .. అలాగే విదేశాలకు కూడా ఎగుమతి చేయగలగాలి. నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని మనం భావి పౌరులకు అందించాలని అన్నారు.

# రాఖీ కట్టేందుకు నడుచుకుంటూ వెళ్లి



కరీంనగర్,- ప్రభాత సూర్యుడు

ఆగస్టు 31అన్న చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమ బందమే వేరు. అమ్మనాన్నలు చూపించేంతటి ప్రేమ వీరిద్దరి మధ్య ఉంటుంది. తరచూ కీచులాడుకున్నా.. కొట్టుకున్నా.. తిట్టుకున్నా.. చివరకు ఇద్దరూ ఒక్కటవుతారు. ఎవరికి ఎలాంటి అపాయం కలిగినా.. వెంటనే చలించిపోతారు. అన్నాచెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల బంధానికి ప్రతీకే రక్షా బంధన్.. జీవితాంతం రక్షగా ఉంటాడనే విశ్వాసానికి ప్రతీకి ఈ రాఖీ. నేడు రాఖీ పండుగను దేశ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. తమ అన్నలకు, తమ్ముళ్లకు రాఖీ కట్టి ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఆడపడుచులు. కొందరు అక్కాచెల్లెల్లు రాఖీ పండుగ వేళ సుదూర ప్రాంతాల నుంచి అన్నదమ్ముళ్ల వద్దకు చేరుకుంటున్నారు. అయితే, ఈ రక్షా బంధన్ పర్వదినాన.. ఓ అవ్వ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తన తమ్ముడికి రాఖీ కట్టేందుకు ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 8 కిలోమీటర్లు కాలి నడకన నడుచుకుంటూ వెళ్తోంది. కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన ఈ అవ్వ తన తమ్ముడికి రాఖీ కట్టేందుకు నడుచుకుంటూనే పొరుగున ఉన్న కొండయ్యపల్లికి పయనమైంది. నడుచుకుంటూ ఎక్కడికి పోతున్నవ్ అవ్వా అని ఓ బాటసారి పలుకరించగా.. తమ్ముడికి రాఖీ కట్టేందుకు వెళ్తున్నానని బదులిచ్చింది. అయితే, ఈ వీడియోను సదరు వ్యక్తులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. అదికాస్తా వైరల్ అవుతంది. తమ్ముడంటే ఆ అక్కకు ఎంత ప్రేమ అంటూ తమ అక్కా చెల్లెల్లను గుర్తు చేసుకుంటున్నారు నెటిజన్లు.

# 4న హాలో 'బుగ్గారం'.. ఛలో కలెక్టరేట్

**జి.పి. నిధుల దుర్వినియోగం పై నిరసన**

**ఉన్నతాధికారుల నిర్లక్ష్యం పట్ల "అర్ధనగ్న ప్రదర్శన"**

**మద్దతుకై ప్రతి పక్షాలకు, ప్రజా సంఘాలకు పిలుపు**




జగిత్యాల - ప్రభాత సూర్యుడు

బుగ్గారంగ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం పట్ల జగిత్యాల జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 4న "హాలో... బుగ్గారం – ఛలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం "అర్ధనగ్న ప్రదర్శన" నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుగ్గారం గ్రామ, మండల, ధర్మపురి నియోజకవర్గ, జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ "ఛలో కలెక్టరేట్" కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు.గత మూడున్నర ఏండ్లుగా కొనసాగుతున్న ఈ న్యాయ పోరాటాన్ని జిల్లా ఉన్నతాధికారులు రాజకీయ ప్రలోభాలకు లొంగి నీరుగార్చుతున్నారని ఆయన విమర్శించారు. బుగ్గారం జి.పి.లో కోటికి పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఆయన ఆరోపించారు. అధికారులు నిర్వహించిన గత మూడు నామ మాత్రపు విచారణలలో సుమారు యాబై లక్షలకు పైగా ఆధారాలు దొరికినా... అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. బాధ్యుల నుండి లక్షలాది రూపాయలు రికవరీ చేసిన అధికారులే... చట్టపరమైన చర్యలు మరిచిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే జగిత్యాల జిల్లాలో కేవలం రూ.5,000 లకే సస్పెండ్ చేసిన అధికారులు లక్షలు, కోట్లు మింగిన వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ఆయన జిల్లా ఉన్నతాధికారులను ప్రశ్నించారు. బుగ్గారం జి.పి.లో దుర్వినియోగం అయిన ప్రతీ పైసా రికవరీ అయి, బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టే దాకా ఈ ధర్మబద్ధమైన, చట్టబద్ధమైన న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని చుక్క గంగారెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## టిఆర్ఎస్ నేత వట్టే జానయ్యకు హైకోర్టులో ఊరట

నల్గొండ- ప్రభాత సూర్యుడు

టీఆర్ఎస్ నేత, డీసిఎంఎస్ ఛైర్మన్ వట్టే జానయ్య యాదవ్ కు హైకోర్టు లో ఊరట లభించింది. తన పైన నమోదైన అక్రమ కేసులను కొట్టివేయాలని జానయ్య హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయన 242,243,244,245 క్రైం నంబర్లు పై కేసులు నమోదు అయింది. జానయ్య పిటిషన్ పై హోమ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, డిజిపి, ఐజీ, డీఐజీ, ఎస్పీ, డీఎస్పీ, , సీఐ లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వచ్చే నెల 13 లోపు జనయ్య పై నమోదు చేసిన కేసుల పై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి ఎలాంటి కేసులు, పిడి ఆక్ట్ నమోదు చేయకూడదు అంటూ కోర్ట్ ఆదేశం ఇచ్చింది.

# జగిత్యాలలో ఏఎన్ఎంలు వినూత్న నిరసన

జగిత్యాల - ప్రభాత సూర్యుడు

రాష్ట్ర ప్రభుత్వం మహిళలమని చూడకుండా మా డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపడం లేదు సార్...మీరే మాకు పెద్ద దిక్కు మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్ట్ ఏఎన్ఎం లు అంబెద్కర్ విగ్రహానికి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి తమ గొడువేళ్లబోసుకున్నారు.అంబెద్కర్ సార్ ... మేము గత 16 ఏళ్లుగా గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తూ చాలీ చాలని జీతాలతో బతుకు బండి లాగిస్తున్న కాంట్రాక్ట్ , సెకండ్ ఏఎన్ఎంలము... మా ఉద్యోగాలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని 16 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు... ఇక మీరైన మా మొర అలకించండంటూ తెలంగాణ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో గురువారం ఏఎన్ఎం లు రాఖీ కట్టి జగిత్యాలలో వినూత్న నిరసన తెలిపారు.ఆర్డీఓ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న శిబిరం నుండి ఏఎన్ఎం లు ర్యాలీగా అంబెద్కర్ చౌరస్తాకు చేరుకుని మాకు న్యాయం జరగాలని చౌరస్తాలో బైక్ పై వెళు న్న బ్రదర్స్, ఆటో ఆత్మియులు, పోలీసు అన్నలు ,బస్సును నడిపే డ్రైవర్స్ పెద్ద అన్నలు, పాత్రికేయ సోదరులకు, యాచకులకు రాఖీలు కట్టి మీ అక్కచెల్లెళ్ళకు అండగా నిలవాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ రాఖీ పండుగను ఇళ్లల్లో అన్న, తమ్ముళ్ల ఆత్మీయతను పంచుకుంటూ రాఖీ కట్టి జరుపుకునే వారమని, కేసీఆర్ పుణ్యమా.. అని.. రోడ్డెక్కి మా సోదరులకు రాఖీ కట్టే పరిస్థితి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలను కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోలేని స్థితిలో ఉన్నామని వాపోయారు.సమ్మె చేస్తున్న ఏ ఎన్ ఎం లకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులను అధికారుల ద్వారా పంపించిందని వాటిని వెనక్కి తీసుకోవాలని మధురిమ డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు, వ్రాత పరీక్ష లేకుండా ,జులైలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని, అంతవరకు సమ్మె విరమించేదిలేదన్నారు. మా అనుభవాలను పరిగణలోకి తీసుకుని రెగ్యులర్ చేసి, ఇంకా ఖాళీలుంటే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసుకోవాలని ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి చొరవ చూపాలని మధురిమ కోరారు. ఈ కార్యక్రమంలో మాదేశి శిరీష, జమున, పి.శిరీష, పద్మ, స్వరూప,సంధ్య, సౌజన్య, పుష్పలత, సుమలత, జ్యోతి,గణిత, వజ్రమ్మ, వనిత, రాజశ్రీ, మధులత, రాజేశ్వరి, రాణి, గోదావరి, లక్ష్మీకాంత పాల్గొన్నారు.

# కరెంట్ కోతలపై కోమటిరెడ్డి మండిపాటు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



కరెంట్ కోతల అంశం ప్రభుత్వంపై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహాం వ్యక్తం చేసారు. కోమటిరెడ్డి మాట్లాడుతూ పర్యటనల్లో కేసీఆర్ 2,3 గంటలు కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాలా...24 గంటలు కరెంట్ కావాలా అని ప్రజలకు చెబుతున్నారు. రాష్ట్రంలో లో ఎక్కడ కూడా 12, 13 గంటల కంటే ఎక్కువ కరెంట్ ఇవ్వడం లేదు కేసీఆర్ సర్కార్. రానున్న రోజుల్లో ఇందులో కూడా కోత ఉండనుంది. రైతులకు కరెంట్ కోతతో ఇబ్బంది తప్పేలా లేదు. ఇప్పటికీ నాకు కరెంట్ కోతపై నల్గొండ మండలం నుంచి పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నల్గొండ మండలం అప్పాజీ పేటలో వారం నుంచి కనీసం 6గంటలు కూడా కరెంట్ రావడం లేదు. పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 24 గంటలు ఇచ్చేంతా కరెంట్ మీద దగ్గర లేకపోతే చెప్పండి సీఎం కేసీఆర్. మీ దగ్గర లేకపోయిన పక్కా రాష్ట్రాల నుంచి అయినా కొని ప్రజలకు 24 గంటల కరెంట్ ఇవ్వండి. ప్రభుత్వం మాటల నమ్మి రైతులు నాట్లు వేసుకున్నారు. – మీరిచ్చిన రైతు బంధు డబ్బులు రైతు తెచ్చిన పెట్టుబడికి వడ్డీ కట్టేందుకు కూడా సరిపోవడం లేదు. కనీసం కరెంట్ అయిన పూర్తి స్థాయిలో ఇచ్చి రైతు నష్టపోకుండా చూడాలని కేసీఆర్ ను కోరుతున్నాను. మూడు నెలల తర్వాత వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. కనీసం ఈ నెల రోజులు అయిన 24 గంటల కరెంట్ ఇవ్వండి కేసీఆర్ అని అన్నారు.

# నారాయణ స్కూల్లో పండుగ సంబరాలు



కుత్బుల్లాపూర్- ప్రభాత సూర్యుడు

కుత్బుల్లాపూర్ లోని సుచిత్ర బ్రాంచ్ నారాయణ పాఠశాలలో గురువారం వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని, విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాల విలువలు వాటి నిర్వహణ పట్ల బాధ్యత తో ఉండాలని పాఠశాల ప్రిన్సిపల్ జే హేమలత అన్నారు. అనంతరం రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా వివిధ రకాల వస్త్ర అలంకరణతో వచ్చిన విద్యార్థులకు ఎన్నాళ్లయినా ఎన్నేళ్లయినా విరిగిపోని బంధం చెదరని బంధం మన అక్క చెల్లెళ్ల అన్న తమ్ముళ్ల అనుబంధం అని తెలియజేసి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలలో రాఖీలు కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏజీఎం పురుషోత్తం రెడ్డి పి ఇ టీ శేఖర్ డీన్ సాయి ప్రకాష్ ఏవో చంద్రశేఖర్ ఇన్చార్జి సంధ్యారాణి శ్రీనివాసరావు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రాస్ రోడ్స్‌లో కమ్యూనిస్టులు

నల్గొండ- ప్రభాత సూర్యుడు

సీఎం కేసీఆర్ హ్యాండివ్వడంతో కమ్యూనిస్టు పార్టీలో క్రాస్ రోడ్డులో నిలబడ్డాయి. కొత్త పొత్తుల కోసం చూస్తున్న కామ్రేడ్లు కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారని సమాచారం.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతారని భావించిన ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు క్రాస్ రోడ్స్‌లో నిలబడ్డాయి. మునుగోడు ఉపఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఎదుర్కొనే వ్యూహంతో చేతులు కలిపిన బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీల స్నేహం మూణ్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ తమ గెలుపు గుర్రాలను ప్రకటించడం కమ్యూనిస్టులకు మింగుడుపడడం లేదు. ఇప్పటికిప్పుడు ఆ పార్టీలు కొత్త స్నేహితులను వెదుక్కోవాల్సిన అనివార్య పరిస్థితులలో కూరుకుపోయాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం ఇరుపార్టీలు కలిసి ఒంటరిగా బరిలోకి దిగాలా? లేదా ఏదైనా పార్టీతో జత కట్టాలా అన్న మీమాంసలో ఉన్నాయి.సీపీఐ, సీపీఎం కలిసే ఎన్నికలకు వెళతామని ప్రకటించిన మరునాడే సీపీఐ కాంగ్రెస్ వైపు అడుగులు వేయడం మొదలుపెట్టింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. సీపీఐకి కాంగ్రెస్‌తో సూత్రపాయమైన పొత్తు కుదిరిందని తెలుస్తోంది. 2014 ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, సీపీఐ పొత్తు పెట్టుకొని పోటీచేశాయి. ఆ ఎన్నికల్లో సీపీఐ నల్లగొండ జిల్లాలో దేవరకొండ స్థానాన్ని గెలుచుకోగలిగింది. నిజంగానే కాంగ్రెస్ తో పొత్తు ఖరారయ్యే పక్షంలో సీపీఐకి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం స్థానాన్ని కేటాయిస్తారని సమాచారం. ఇక్కడి నుంచి ఆ పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీ చేసే అవకాశం ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వనమా వెంకటేశ్వరరావు ఆ తర్వాత బీఆర్ఎస్ లో చేరారు.

# సాలూరులో శాంతి ర్యాలీ

సాలూరు- ప్రభాత సూర్యుడు

మణిపూర్ లోని మహిళలపై జరిగిన హత్యాకాండ కు నిరసనగా సాలూరు మండల ట్రైబల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. మారుమూల కురుకుటి గ్రామం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ దండిగాం మరిపల్లి గంగన్నదొరవలస మీదుగా మామిడిపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఫెలోషిప్ ప్రతినిధి సువార్త రావు మాట్లాడుతూ భారతదేశంలో హిందువులు క్రైస్తవులు ముస్లింలు కలిసికట్టుగా ఉన్నారని లేనిపోని అపోహలతో అసాంఘిక శక్తులు అల్లకల్లోలం సృష్టిస్తున్నాయని మణిపూర్లో ఇదేవిధంగా జరిగిన హింసకాండను నిరసిస్తూ తాము ఈరోజు శాంతియుత ర్యాలీ చేపట్టామని చెప్పారు దీనిపై ఆయా ప్రభుత్వాలు ఆలోచించి తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో అన్ని మతాలు వారు సమాన స్వేచ్ఛతో సోదర భావంతో మెలగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

# శ్రావణ మాసం మూడ గురువారం విశేష పూజలు

కౌతాళం- ప్రభాత సూర్యుడు

మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కల్పవృక్షం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మూడవ గురువారము శ్రావణ మాస విశేషాలు దినోత్సవ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రావణమాస పూజలు నిర్వహించారు. జిల్లా నుండే కాకుండా తెలంగాణ, కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ శ్రీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం ఆరు గంటల నుండే దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అలయ అదికారులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ అధికారి వాణి సూపర్డెంట్ వెంకటేశ్వర్లు రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించారు.

# సోదరభావానికి ప్రతీక రక్షాంధన్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా గురువారం వెస్ట్ మారెడ్ పల్లి లోని తన నివాసానికి మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి మంత్రి చేతికి రాఖీలు కట్టారు. అమీర్ పేట మాజీ కార్పొరేటర్ తో పాటు బన్సీలాల్ పేట, అమీర్ పేట, సనత్ నగర్, బేగంపేట, మొండా మార్కెట్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, ముస్లీం మహిళలు కూడా మంత్రికి రాఖీలు కట్టి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు.బ్రహ్మకుమారిల ఆధ్వర్యంలో కూడా మంత్రికి రాఖీలు కట్టారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215